


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

11 మంగళవారం ఆగస్టు 2026 పేజీలు: 3


## ముందస్తు అరెస్టులు మానవ హక్కుల ఉల్లంఘనే!




**సత్య నిష్ఠ :తిరుమలగిరి సాగర్ :** తిరుమలగిరి సాగర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జునసాగర్ లో వరుణ యాగం చేస్తున్న నేపథ్యంలో తిరుమలగిరి సాగర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉంటదని ముఖ్యమంత్రి కార్యక్రమం ఉన్నదని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకుల్ని ముందస్తు అరెస్టు చేయడం మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తది అని ఇప్పటికైనా ఈ నియంత ప్రభుత్వం ప్రతిపక్షాల మీద అణచివేత ధోరణి మానుకొని రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు అరెస్ట్ అయిన వారిలో మండల పార్టీ నాయకులు చవ్వ నాసర్ రెడ్డి శాగం కోటిరెడ్డి వల్లపు ఎల్లయ్య జూపల్లి గోపి తదితరులు ఉన్నారు.

## కృష్ణా నది తీరంలో ప్రశాంతంగా

# ముగిసిన వరుణ యాగం

- **హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు**
- **పూర్ణకుంభంతో సీఎం దంపతులకు స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం**
- **108 రుత్వికులు, అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహణ**
- **హాజరైన మంత్రులు కోమటిరెడ్డి , ఉత్తమ్, కొండా సురేఖ**

**నల్లగొండ-ఆగస్టు 10 (సత్య నిష్ఠ)**

దేశ, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్ వద్ద కృష్ణా నది ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చిన 108 మంది రుత్వికులు, అర్చకుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 4 గంటల 5 నిమిషాలకు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా వరుణ యాగం



ప్రారంభమైంది. ఈ వరుణయోగం సోమవారం సాయంత్రం 3 గంటల 24 నిమిషాలకు పూర్ణాహుతితో ముగిసింది. ఋత్వికులు, అర్చకులు గోపూజతో యాగాన్ని ప్రారంభించి, యాగ ప్రదక్షిణము, పుణ్యా వచనం, అంకురార్పణం, ఋష్యశృంగ పూజ, తదితర పూజలతో వేదమంత్రాల మధ్య సాగిన వరుణయాగం వర్షాలు సమృద్ధిగా కురవాలని నిర్వహించడం జరిగింది. కృష్ణానది ఒడ్డున చతుర్వేధ పారాయణంతో నిర్వహించిన ఈ యాగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దంపతులు పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులకు పూర్ణకుంభంతో, యాగశాల వద్దకు మేళా తాళాల తో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి దంపతులు వరుణ యాగంలో పాల్గొని పూర్ణాహుతి గావించి యాగాన్ని ముగించారు. అంతకుముందు సాగర్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి బి సి



సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, పలువురు. ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ లు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ వరుణ యాగంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా



సురేఖ, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,మరో విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శానసమండలి స బ్యులు, శానననభ్యులు శంకర్ నాయక్,రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారు లు కే కేశవ రావు ,సుదర్శన్ రెడ్డి ,మాజీ మంత్రి జనా రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్,ఎస్ పి శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,దనాగార్జున సాగర్ ఎం ఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి, ఆలేరు,భువనగిరి, తుంగతుర్తి, మిర్యాలగూడ,దేవరకొండ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి,బాలునాయక్,కార్పొరేషన్ చైర్మన్లు,మున్సిపల్ చైర్మన్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణా రెడ్డి,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

**చాట్ల నగేష్ జన్మదినం సందర్భంగా అల్పాహారం పంపిణి**



**నకిరేకల్ ఆగష్టు 10 (సత్య నిష్ఠ):** సోమవారం నాడు లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటిన్నియల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక స్టేడియం లో వాకింగ్ చేసే వాకర్స్ కు ఉచిత షుగర్ బి పి పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి దాదాపు 150 మెంబెర్స్ కు పరీక్షలు చేయడం జరిగింది. అదేవిదంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో వీల్స్ మరియు మీల్స్ కార్యక్రమం లో భాగంగా ప్రోగ్రాం చైర్మన్ చాట్ల నగేష్ జన్మదినము సందర్బంగా వారు దాదాపు 200 మందికి ఆల్పాహారం పెట్టడం జరిగింది. పై కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన లయన్ లీడర్స్ ప్రెసిడెంట్ లయన్ సూదిరెడ్డి బాబురెడ్డి చార్టర్ ప్రెసిడెంట్ లయన్ ఎంజేఫ్ యానాల రజనీకాంత్ రెడ్డి, జోనల్ చైర్మన్ లయన్ డి సత్యనారాయణ డిస్ట్రిక్ట్ జిఎల్టీ మెంబర్ యర్ర శంబులింగారెడ్డి డీసీ మెంబెర్ శేఖర్ శెట్టి పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ కందాల ప్రేమనాథరెడ్డి పాస్ట్గ్ జ రావిరాల అశోక్ పాస్ట్ ప్రెసిడెంట్ వంటే పాక సోమేశ్ లయన్ లీడర్స్ యానాల రాంరెడ్డి ఆదిరాల ప్రవీణ్ చాట్ల నగేష్ కొడిదల శ్రీనివాస్ అల్లుబెల్లి విజయకుమార్ రెడ్డి బాసాని సైదులు ప్రదీప్ పవార్ నిమ్మల సైదులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ప్రజా సేవకుడు పగడాల సైదులు యాదవ్ ఆర్థిక సాయం



**సత్య నిష్ఠ :తిరుమలగిరి సాగర్ :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన అనుముల గామ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతిచెందిన విషయం తెలుసుకున్న ప్రజా సేవకుడు పగడాల సైదులు యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తన సేవా కార్యక్రమంలో భాగంగా మృతురాలి కుమారుడు అనుముల యేసుకు రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఎక్కడ ఏ ఆపద ఎదురైనా తన వంతు సాయం చేసేందుకు ముందుకు వస్తూ, గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తూ వారి ఆశీర్వాదాలు పొందుతున్నారు. ప్రజా సేవ చేయడమే తన కర్తవ్యంగా భావిస్తూ, తనదైన శైలిలో ప్రజా సేవకుడిగా గుర్తింపు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పున్నమ్మ సైదులు, గ్రామ పెద్దలు దండం శ్రీను, ఇరిగి సైదులు, అనుముల సోమయ్య, అనుముల గోపి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వ పెద్దపీఠ

- 4.21 లక్షల మందికి గ్రూప్ ప్రమాద బీమా రక్షణ
- ఎల్ వి రమణ ముదిరాజ్



నల్లగొండ-ఆగస్టు 10( సత్యనిష్ఠ ) దేశంలోని మత్స్యకార కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో, 2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని 4,21,767 మంది నమోదిత మత్స్యకారులకు గ్రూప్ ప్రమాద బీమా పథకం అమలవుతోందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర నాయకులు ఎల్ వి రమణ ముదిరాజ్ తెలిపారు. ప్రీమియంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు భరిస్తుండగా, కేంద్ర ప్రభుత్వం సింహభాగం వాటాతో మత్స్యకారులకు అండగా నిలుస్తోందన్నారు. 18 నుండి 70 ఏళ్ల వయస్సు గల నమోదిత మత్స్యకారులందరికీ వర్తించే ఈ పథకం ద్వారా, 2026 జూన్ 1 నుండి నిరంతర బీమా భద్రత కల్పించబడుతోంది. ఇందులో ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత సంపూర్ణ వైకల్యానికి రూ. 5 లక్షలు, పాక్షిక వైకల్యానికి రూ. 2.50 లక్షల బీమా రక్షణ లభిస్తుండగా, ఆసుపత్రి చికిత్సకు రూ. 25 వేల వరకు వైద్య సహాయం అందుతుందని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ అద్భుతమైన సంక్షేమ పథకాన్ని అర్హులైన మత్స్యకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎల్ వి రమణ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

## దానాకర్ణ, నడిండపల్లి శ్రీ హర్ష పుట్టినరోజు అన్నదానం




నార్కెట్ పల్లి,ఆగస్టు 10 ( సత్య నిష్ఠ):ఇటీవల రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ తో మరణించిన,తదనంతరం తన ఒంట్లో ఎన్ని అవయవాలు దానాలు చేసి ఇతరులకు పునర్జన్మ అందించిన వ్యక్తి,ఇతరులకు ఉపయోగపడతాయో అన్నిటిని దానం చేసిన గొప్ప హృదయం కలిగిన కుటుంబంకి,జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ వారిచే శాలువాతో సన్మానం చేసి,మెమో తీసుకున్న గొప్ప కుటుంబం నడింపల్లి బలరాం - రాములమ్మ మనవడు, నడింపల్లి సత్తయ్య - హేమలత కుమారుడు నడింపల్లి శ్రీ హర్ష పుట్టినరోజు సందర్భంగా మనం స్వచ్ఛంద సంస్థ లో 620 రోజున 100 మంది నిరుపేదల ఆకలి తీర్చాడం లో మళ్ళీ పాల్పంచుకున్నాడు.నడింపల్లి సత్తయ్య మాట్లాడుతూ నా కుటుంబంలో జరిగిన విషాదం ఎవ్వరికి జరగొద్దు అని, ఎవ్వరి జీవితాలు శాశ్వతం కాదు అని, వున్నప్పుడే కలిసిమెలిసి, ఇతరులకు చేయూతగా ఉండాలి కోరారు, ఈ కార్యక్రమంలో నడింపల్లి శ్రీశాంత్, మేడబోయిన శంకర్, మేడబోయిన శేఖర్ హేమలత, ముంత సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం జైళ్లకు సిద్ధమే, రోడ్డెక్కిన కార్మిక, కర్షక లోకం

- జైల్ బరో కార్యక్రమంలో ములకలపల్లి రాములు




కోదాడ - ఆగస్టు 10 (సత్యనిష్ఠ), క్విట్ ఇండియా స్ఫూర్తితో విదేశీ స్వదేశీ కార్పొరేట్ సంస్థలు భారత వ్యవసాయ రంగం నుండి తప్పుకోవాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. సోమవారం అఖిల భారత కమిటీల పిలుపులో భాగంగా కోదాడ పట్టణంలో జైలుబరో కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సుందరయ్య భవనం నుండి ప్రదర్శనగా బయలుదేరి అనంతరం రంగా థియేటర్ సెంటర్లో రాస్తారోకో చేయటం జరిగింది. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి భారతదేశ సంపద ను స్వదేశీ, విదేశీ గుత్త పెట్టు బడి దారులకు అప్పనంగా అప్ప గిస్తున్నారని ఆయన విమర్శించారు. కార్మికులు, కర్షకు లు, వ్యవసాయ కార్మికులు సాధించుకున్న చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలు తీసు కొచ్చారని ఆయన విమర్శించారు. క్విట్ ఇండియా స్ఫూర్తి తో వేలాది మంది కార్మికులు, కర్షకులు రోడ్డెక్కి తన హక్కుల కోసం నినదించారని వారన్నారు. పార్లమెంట్లో తన మంది బలాన్ని ఉపయోగించి నాడు ప్రజలు సాధించుకున్న చట్టాలను రద్దు చేసి ప్రజా వ్యతిరేక మైన పాలన కొనసాగిస్తున్నారనీ నివిమర్శించారు. వామ పక్షాలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి వివిజి రాంజీ పథకాన్ని తీసుకొచ్చి పేదల కంట్లో మట్టి కొట్టాడని ఆయన విమర్శించారు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో తీసుకొచ్చిన విద్యుత్ సవరణ బిల్లును విత్తన చట్టని రద్దు చేసి భారత వ్యవ సాయ రంగాన్ని కాపాడాలని ఆయన అన్నారు. అనంతరం రాజీవ్ చౌరస్తాలో రాస్తారోకో చేసిన సిపిఎం నాయకులను కార్య కర్తలను పోలీసులు అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ, రైతు సంఘం నాయకులు బుర్రి శ్రీరాములు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, రైతు సంఘం నాయకులు షేక్ సైదా, మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోంపంగు రాధాకృష్ణ, సిఐటియు నాయకులు బచ్చలకూరి స్వరాజ్యం, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, రైతు సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగటి రాములు, రామారావు, రాముడు, సత్తిరెడ్డి, శరబందరెడ్డి, సోంపంగు జానయ్య , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరె రామకృష్ణారెడ్డి, షేక్ హుస్సేన్, రైతు సంఘం రైతు సంఘం నాయకులు రాపోలు సూర్యనారాయణ, జుట్టుకొండ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కాకతీయ సమితి సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కోదాడ - ఆగస్టు 10 (సత్యనిష్ఠ) సమాజ శ్రేయస్సు కోసం కోదాడ కాకతీయ సేవా సమితి చేస్తున్న సేవలు అభినంద నీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొనియాడారు. సోమవారం కోదాడ పట్టణంలోని దుర్గాపురం వై-జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే కునంనేని సందర్శించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లో ప్రతిభ కలిగి, పేదరికంలో ఉన్న విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందించడంతో పాటు, అన్ని వర్గాల ప్రజలకు చేదోడుగా నిలవడం కాకతీయ సేవా సమితి సేవా తత్పరతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కళ్యాణ మండపం ద్వారా వచ్చే ఆదాయాన్ని కుల మతాలకు అతీతంగా పేద ప్రజల సంక్షేమానికి ఖర్చు చేయడం ఆనంద దాయకమన్నారు. రాష్ట్రం లోనే కోదాడ కాకతీయ సేవ సమితి ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. అనంతరం సేవా సమితి సభ్యులు ఎమ్మెల్యే కూనంనేనిని శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు పెదనాటి వెంకటేశ్వరరావు, వేమూరి సురేష్, రావెళ్ల సీతారామయ్య, డాక్టర్ జాస్తి సుబ్బారావు, మారుతి మాధవరావు, కొత్త రాంబాబు, మందడపు అనంతరామయ్య, కాకర్ల వెంకటేశ్వరరావు, కోదాడు పట్టణ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన పున్న కైలాస్ నేత



నల్గొండ - ఆగష్టు 10 ( సత్య నిష్ఠ): వరుణ మహాయాగానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికిన నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత.

## మహా వరుణ యాగంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి



సత్య నిష్ఠ :తిరుమలగిరి సాగర్: తెలంగాణ రాష్ట్ర శ్రేయస్సు,సకాలంలో వర్షాలు కురిసి, జలాశయాలు నిండాలని ఆకాంక్షిస్తూ, నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రంలో చేపట్టిన మహా వరుణయాగంలో,108 మంది రుత్వికులు,11 హోమ కుండాలతో,వేద పండితుల ఆధ్వర్యంలో,ప్రత్యేక మంత్రోచ్చారణలు, హోమాలు, పూర్ణాహుతి ఈ యాగాన్ని అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ ఎనుము ల రేవంత్ రెడ్డి-గీత గార్లు దంపతులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖ మాజీ సీఎల్పీ నేత గౌరవ కుందూరు జానా రెడ్డి గారు,రాష్ట్ర మంత్రివర్యులు మరియు జిల్లా శాసనసభ్యులతో పాటు కలిసి పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు గౌరవ కుందూరు జయవీర్ రెడ్డి గారు

# ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం నల్లగొండ జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

- రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగుల జ్యోతి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎన్నిక
- జిల్లా అధ్యక్షుడిగా గ్యార యాదగిరి ఏకగ్రీవ ఎన్నిక



**నలగొండ --ఆగస్టు 10 (సత్య నిష్ఠ):** ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం నల్లగొండ జిల్లా నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగుల జ్యోతి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా గ్యార యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులు నిర్ణయించారు.

**నూతన కమిటీ వివరాలు**

జిల్లా అధ్యక్షుడు: గ్యార యాదగిరి
ప్రధాన కార్యదర్శి: ఒంటెపాక సుష్మ
అధికార ప్రతినిధి: అద్దంకి కిరణ్
ఉపాధ్యక్షులు: శంకర్, తొంట సుధా, పొలిమేర దశరథ
సహాయ కార్యదర్శులు: రామావత్ బాలు నాయక్, నల్లబెల్లి డేవిడ్ రాజ్, ఇంద్ర కుమార్, ప్ర చార కార్యదర్శులు: కొమ్ము సుదర్శన్, మేడి స్వామి
కోశాధికారి: సైదాచారి
కమిటీ సభ్యులు: విద్య శ్రీ, గుండె రామలింగం, నామ సైదులు, కొమ్ము యాదగిరి, ముదిగొండ యాదయ్య, శ్రీలత, అందుగుల నాగరాజు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఫౌండర్ మచ్చ నరసయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఈదుల రామాంజనేయులు, అధికార ప్రతినిధి మాతంగి రాములు, కోశాధికారి ఆకులపల్లి శ్రీను, సహాయ కార్యదర్శి స్వామి, రాష్ట్ర నాయకులు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు గ్యార యాదగిరి మాట్లాడుతూ.. జిల్లాలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం సంఘం తరపున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా, వారి హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వంపై అవసరమైన స్థాయిలో ఒత్తిడి తీసుకువస్తామని పేర్కొన్నారు.

# వివాహ వార్షికోత్సవ అభినందనల వెల్లువ

- నరసింహమూర్తి, వర, (మే) కళ్యాణం ఆదర్శమే

**కోదాడ – ఆగస్టు 10 (సత్యనిష్ఠ),** నడిగూడెం మండల కేంద్రానికి చెందిన శంభుని నరసింహ మూర్తి మరియు ఆయన సతీమణి వర కళ్యాణి వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు తోటి పత్రిక విలేకరులు, ప్రభుత్వ , ప్రైవేటు ఉద్యోగులు, బంధు మిత్రులు అనేక మంది నేడు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. 1997 ఆగస్టు వివాహం జరిగింది, నా పెళ్లిరోజు తెలుసుకొని, నాకు ఎన్నడును ఇలా వాట్సాప్ లలో పెట్టే అవ కాశం రాలేదు. సన్నిహితుల ద్వారా అవకాశాలు కల్పించారు వారికి కృతజ్ఞుడను, నరసింహ మూర్తి, ఉదయం పత్రిక నుండి వార్తా పత్రికలో



36. సంవత్స రాలు సీనియర్ జర్నలిస్టుగా, నడిగూడెం ఉమ్మడి మండలంలో ప్రతి ఇంటికి సుపరిచితులు అనడంలో సందేహం లేదు. మండల స్థాయి అనధికార ప్రభుత్వ అధికారిగా వ్యవ హరించిన మనిషిలో ఏమాత్రం గర్వం లేకుండా చిన్న పిల్లవాడు నుంచి యువకులు, పెద్దల దగ్గర్నుండి ముసలి వాళ్ళ వరకు కూడా ఎంతో గౌరవ మర్యాదలు సంపాదించుకున్న వ్యక్తి ఎస్ఎన్ మూర్తి, ఆయన పిలుపులోనే చిరునవ్వు ఆనందం కొట్టొచ్చి నట్లు, ముఖ కావాలిక లో ఆనందాన్ని పంచుతూ ఉంటుంది. అటు వంటి వ్యక్తికి జీవితంలో ఎన్నో వడధోడుకులు వచ్చినప్పటికీ పత్రికను నమ్ము కున్న వ్యక్తిగా, వృత్తిని బాధ్యత తో నిర్వహిస్తూ ఎంతటి కష్ట కాలంలో అయినా దంపతుల మధ్య చిన్న మనసు మర్దలు కూడా లేకుండా ఒకరి పట్ల ఒకరు అన్యోన్యతకు గొప్ప నిదర్శనం మీ భార్యాభర్తల బంధం మా అందరికీ ఆదర్శం. మీ దాంపత్య జీవితం మరింత ప్రేమాను రాగాలతో ఆనందం సంతోషా లతో ఆయురారోగ్యా లతో ప్రతి అడుగులో మీ దంపతుల జీవితాలు 1000 ఏళ్లు వర్ధిల్లాలని కోరుకుంటూ మూర్తి కుటుంబ అభిమానులు కోరు కుంటున్నారు.

# దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి



- సి ఐ టి యు జాతీయ కౌన్సిల్ సభ్యులు కల్లూరి మల్లేశం

**యాదగిరిగుట్ట టౌన్– ఆగస్టు 10( సత్య నిష్ఠ):** కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దేశ సంపదను బహుళజాతి కార్పొరేట్ యాజమాన్యాలకు దోచిపెడుతోందని , పరిపాలించే అధికారం ఏ మాత్రం లేదని వెంటనే గద్దె దిగాలనీ సీఐటీయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు కల్లూరి మల్లేశం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ , రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల జాతీయ కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా యాదగిరిగుట్ట అంబేద్కర్ విగ్రహం ముందు జైల్ బరో సందర్భంగా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ మోదీ పాలనలో సామాన్య ప్రజలపై, కార్మికులపై తీవ్రమైన భారాలు పడుతున్నాయని మండిపడ్డారు. బ్రిటిష్ కాలంలో సైతం భారత కార్మిక వర్గం పోరాడి అనేక హక్కులను సాధించుకు న్నదని వాటిలో 29 చట్టాలను రద్దు చేసి, కార్మికులకు నష్టం చేకూర్చేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురా వడం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడమేనని ఆరోపించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్లను, వారికి కొమ్ము కాస్తున్న కేంద్ర మతోన్మాద బిజెపి ప్రభుత్వ విధానాలను దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కును ప్రశ్నార్థం చేస్తూ ఎనిమిది గంటల పనిని పన్నెండు గంటలు పెంచుతూ తెచ్చిన ?కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. రైతులకు వర్తిస్తున్న ఉచిత విద్యుత్ నీ ఎత్తివేసే విద్యుత్ సవరణ చట్టాన్ని ఎత్తివేయాలనీ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం కోసం వీబీ జి రామ్ జి పథకాన్ని కేంద్రం తీసుకువచ్చిందని దాన్ని రద్దు చేసి పాత మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలను ఉపసంహరించుకోవాలనీ లేని యెడల దేశవ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే షరీఫ్, మాజీ సర్పంచ్ భీమగాని రాములు,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారు సత్యనారాయణ ,జిల్లా సహాయ కార్యదర్శి చెక్క రమేష్, సిఐటియు నాయకులు కాల్నే స్వామి, యూనియన్ నాయకులు సుగుణ మాలతి, బండ శ్రీశైలం, కంబాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ మండల ప్రధాన కార్యదర్శిగా పెండెం శ్రీనివాసులు



**కట్టంగూర్ – ఆగస్టు 10 (సత్య నిష్ఠ):** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) కట్టంగూరు మండల నూతన ప్రధాన కార్యదర్శిగా పెండెం శ్రీనివాసులు, స్కూల్ అసిస్టెంట్ (హిందీ), జెడ్ పి హెచ్ ఎస్ పరడ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. సోమవారం జరిగిన మండల సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. కట్టంగూరు మండలంలో టి ఆర్ టి ఎఫ్ సంఘ బలోపేతానికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన ప్రధాన కార్యదర్శి పెండెం శ్రీనివాసులు అన్నారు. కట్టంగూరు మండల శాఖ అధ్యక్షులు చిట్టబోయిన లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తరాల పరమేశ్ యాదవ్, రాష్ట్ర గౌరవ సలహాదారులు ముప్పిడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ**




**భువనగిరి – ఆగష్టు 10 ( సత్య నిష్ట):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విబిజి గ్రామ్ జి చట్టాన్ని రద్దుచేసి ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, విద్యుత్ సవరణ బిల్లు మరియు విత్తన సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, ఆహార భద్రత చట్ట సవరణను విరమించుకోవాలని, కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం విధానాలపైన జైల్ బరో కార్యక్రమం సందర్భంగా పోచంపల్లి పట్టణంలో సిఐటియు , తెలంగాణ రైతు సంఘం , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల భువనగిరి చౌరస్తాలో " రాస్తారోకో " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లెబర్ కోడ్లను కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని, యూనియన్ పెట్టుకోవడానికి అవకాశం లేకుండా పోతుందని అన్నారు. ఉద్యోగులను తొలగించడం, సమ్మె హక్కుపై ఆంక్షలు విధించడం, 8 గంటల పనిని 12 గంటల వరకు పెంచుకునేందుకు కంపెనీలకు ఈ కోడ్లు వెసులుబాటు కల్పిస్తున్నాయని తక్షణం రద్దు చేయాలని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్తగా తీసుకువచ్చిన విబిజి గ్రామ్ జి చట్టం వల్ల గ్రామీణ వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని తెలిపారు. గత పథకంలో అన్-స్కిల్డ్ కూలీల వేతనాల ఖర్చును 100% కేంద్ర ప్రభుత్వమే భరించేది. కానీ కొత్త చట్టంలో నిధుల కేటాయింపును 60 శాతం, రాష్ట్రలు 40 శాతం నిష్పత్తికి మార్చారని దీనివల్ల రాష్ట్రాల మీద అప్పుల భారం పడి ఉపాధిని బందు చేయాలని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ కొత్త చట్టం ఉపాధి కల్పనలో భారీ తగ్గుదల ఉంటుందని అమలు చేసిన మొదటి నెలలోనే గ్రామీణ ఉపాధి కల్పన దేశవ్యాప్తంగా దాదాపు 50 శాతం తగ్గిందని విమర్శించారు. ఏడాదికి 60 రోజుల పాటు ఉపాధి పనులను నిలిపివేస సొంత భూమి లేని నిరుపేద కూలీలు, మహిళా కార్మికులకు వ్యవసాయ పనులు దొరకని రోజుల్లో తీవ్ర జీవనోపాధి సంక్షోభం ఎదురవుతోందని ఇప్పటికైనా వివిజి గ్రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, రైతులందరికీ పూర్తి వ్యవసాయ రుణాల మాఫీ ప్రకటించాలని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలను (ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును) ఆపాలని, కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే ప్రతిపాదిత నూతన విత్తన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసినారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే అమెరికా తదితర దేశాలతో జరుగుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. జాతీయ ఆహార భద్రత చట్ట సవరణను క్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు తిరగబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి , రైతు సంఘం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి , సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు , పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి , తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష , కార్యదర్శులు పగిళ్ల లింగారెడ్డి , గూడూరు బుచ్చిరెడ్డి , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష , కార్యదర్శులు బొడ్డు కిషన్, ప్రసాదం విష్ణు పాల్గొని మాట్లాడగా మూడు సంఘాల బాధ్యులు అందెల జ్యోతి, గూడూరు రాంరెడ్డి, పత్తి బిక్షపతి, వారాల మల్లారెడ్డి, బాబు, ఉపేందర్, శంకర్, స్వామి, సలీం, లింగస్వామి, అరుణ, జయమ్మ, శారద, మనీలా, పద్మ, వసంత, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలి

- **ఏ.ఐ.కే.ఎం.ఎస్ - ఐ.ఎఫ్.టీ.యూ ఆధ్వర్యంలో జైల్ భరో నిరసన**




**నల్లగొండ –ఆగస్టు 10 (సత్య నిష్ఠ )**

కేంద్ర ప్రభుత్వం స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రైతు, కార్మిక, ప్రజలకు వ్యతిరేకంగా దేశంలో బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తున్న విధానాల మూలంగా పేదరికం, అసమానతలు పెరిగిపోతున్నాయని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జ్వాల వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్ లు అన్నారు. అమెరికా, బ్రిటన్, లండన్ తదితర దేశాలతో బిజెపి కేంద్ర ప్రభుత్వం చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) ఇచ్చిన దేశవ్యాప్త జైల్ బరో కార్యక్రమం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏఐకేఎంఎస్, ఐఎఫ్ టీ యు సంఘాల ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహ వద్ద జైల్ బరో నిరసనను తెలిపి వాణిజ్య ఒప్పందాల ప్రజలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని, నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ చట్టాలను ఉపసంహరించుకోవాలని, పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్, యూరోపియన్ దేశాలతో భారత ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ ఒప్పందాలు చేసుకోవడం, భారత వ్యవసాయ రంగంలోకి 32 దేశాల నుండి దిగుమతులకు అవకాశం కల్పించడం రైతులను సంక్షేమలోకి నెట్టివేయడమేనని తెలిపారు. ఇతర దేశాలలో పండించిన పంటలను భారత్ కు దిగుమతి చేస్తే జీరో సుంకం విధించడం భారత్ పంటలను ఎగుమతి చేస్తే 50% శుంకాలను విధించడం మోడీ ప్రభుత్వ అసమర్థ విధానాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. మరోవైపు దేశంలో రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నరేంద్రమోడీ ప్రభుత్వ పాసిస్తూ విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులలో జైలు బరో కార్యక్రమాలు నిర్వహిస్తున్న రైతు కార్మిక సంఘాల నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామికమని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్, ఐ ఎఫ్ టి యు, పి డి ఎస్ యు, పి వై ఎల్ నాయకులు బీవీ చారి, పోలే పవన్, రావుల వీరేష్, చింతల వెంకటరమణ, బొల్లెపల్లి రామకృష్ణ, సాగర్, ఇందూరి లోకేష్, ప్రణబ్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.